ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు

విశాలాంధ్ర-పామూరు : బాగా చదువుకుని ఉన్నత చదువులతో ఉత్వాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎంపీడీవో వి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక అనిల్ గార్డెన్‌లో వెంగమాంబ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ప్రిన్సిపాల్ షేక్ షమీర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఇష్టముతో చదివితే ఎంతటి కష్టమైనా విజయాలను సొంతం చేసుకోవచ్చన్నారు. చదువులో రాణించి ఉన్నత ఉద్యోగాలలో సమాజాభి వృద్ధికి పాటుపడినప్పుడే తల్లిదండ్రుల కళలు సాకారం అన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విజయతలకు ఎంపీడీవో వి శ్రీనివాసుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. సందర్భంగా నిర్వహించిన విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

చిరు ధాన్యాలలో అధిక పోషక విలువలు

విశాలాంధ్ర-దొనకొండ: చిరు ధాన్యాలలో అధిక పోషక విలువలు ఉంటాయని ఏఎన్‌ఎం సంతోషకుమారి తెలిపారు. మండలంలోని పోలేపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో పోషాకాహార మాసోత్సవాలు శుక్రవారం జరిగాయి. ఏఎన్‌ఎం మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు, తల్లులు పోషకాహారం కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిన్న వయస్సులోనే బాలికలకు వివాహం చేయటం వలన కలిగే నష్టాల గురించి మరియు వారు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. రాగి లడ్డు, ఆకు కూరలతో రొట్టె, సొద్ద బూరెలు మొదలైనవి చిన్నారుల తల్లులతో సూపర్‌వైజర్ చేయించి, పోషకాహార విలువల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యకర్త బి.సారమ్మ, ఆశా కార్యకర్త వెంకటమ్మ, ఆయా వెంకాయమ్మ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సత్తా సాటిన జిల్లా పరిషత్ బాలికలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ సెప్టెంబర్ 9 10 తేదీల్లో కర్నూల్లో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో సింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ.దేవశ్రీ తన్వి అండర్ విభాగంలో 12 విభాగంలో రాష్ట్రంలో మూడో స్థానం సాధించారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎల్ లావణ్య సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం సాధించడంతో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే మహాలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. వచ్చేనెల 26,29 జరిగే జాతీయస్థాయి పోటీలలో అస్సాం గౌహతిలో పాల్గొంటారని తెలియజేశారు. పాఠశాలలోని సిబ్బంది ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల పరిశీలన

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తో పాటు పలు పాఠశాలలను పోలింగ్ బూత్లను దర్శి ఈఆర్ఓ లోకేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌ను ఆయన పరిశీలించారు. రేసలైజేషన్‌లో భాగంగా పోలింగ్ బూత్‌ను ఆయన పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సీల్దార్ జి పుల్లారెడ్డి, ఉపసర్పంచి బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ సర్పంచి ఇందూరు పిచ్చిరెడ్డి, సిఓ దేవ కాంత్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని బద్వీడు గ్రామములోని స్కూల్ నందు ఐటీడీఏ, వైస్సార్ ఆరోగ్యశ్రీ వారి అధ్యర్యంలో వైద్యశిబిరం శుక్రవారం జరిగింది. ఈ వైద్యశిబిరం పెద్దరవీడు పీహెచ్‌సీ డాక్టర్ రవి అధ్యర్యంలో జరిగింది. ఈ వైద్య శిబిరం బద్వీడు గ్రామ సర్పంచి కంచెరళ్ల చెన్నమ్మ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఒంగోలు నుండి. అనీష్ కిడ్నీ సెంటర్ వారు అలాగే యంపియం ఆర్థోపేడిక్ హాస్పిటల్ డాక్టర్ వీరయ్యచౌదరి, డాక్టర్ రామ్మోహనరావులు పాల్గొని 194మంది రోగులను పరీక్షంచి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే చెంచు గిరిజనులకు గర్భిణీలకు ప్రోటీయన్ పౌడర్, ఐరన్ సిరప్ పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వైస్సార్ ఆరోగ్య శ్రీ డివిజనల్ టీం లీడర్ దీన హెప్సిబా. ఆరోగ్య మిత్రలు మందగిరి చంద్రశేఖర్, యం సాంబయ్య, స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎం ఎలిశమ్మ, ఆశ వర్కర్ యం ఆదినారాయణమ్మ పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

దోర్నాల ఎస్సై అంకమ్మరావు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఈ నెల 18వ తేదీ వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాలకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని స్థానిక ఎస్సై పి.అంకమ్మరావు తెలియజేశారు. అనుమతులు లేనిదే పంచాయతీ ప్రైవేటు స్థలాలలో విగ్రహాలు పెట్టకూడదని తెలియజేశారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు ముందుగా సదరు ప్రైవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి ప్రభుత్వ స్థలం అయితే పంచాయతీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వినాయక పండుగ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపాల వద్ద నియమ నిబంధనలు పాటించాలని గణేష్ విగ్రహం ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్‌హెచ్ఓ అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ఐదుగురు సభ్యులుగా ఏర్పడి వారి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అంతర్జాలంలో పొందే అనుమతి పత్రంతోపాటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని ఎస్ఐ అంకమ్మరావు తెలియజేశారు. ఎలాంటి అనుమతులు పొందకుండా గణేష్ మండపాలు నిర్మించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

వైసీపీలో గుబులు

- చంద్రబాబు అరెస్టుతో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత
- కేసులన్నీ కక్ష సాధింపుగా భావిస్తున్న సామాన్యులు
- పోలీసులతో నిరసనలు అణచివేస్తున్నారని విమర్శలు
- ఎన్నికల్లో ప్రభావం చూపుతాయని వైసీపీ శ్రేణుల కలవరం

విశాలాంధ్ర-కనిగిరి : చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల నుంచి ఆవేదన వ్యక్తం అవుతుంది. నిరసనలకు మద్దతు పెరుగుతుంది. ఉద్యోగ వ్యాపార సామాన్య ప్రజల నుంచి విడిపిస్తున్న మాటలతో వైసిపికి గుబులు పట్టుకుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని వైసీపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు పాదయాత్రతో వచ్చిన ప్రభంజనంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రాధాన్యతస్థాయి గెలిచిన స్థానాలన్నీ టిడిపి గెలిచే అవకాశాలు ఉన్నట్లు వైసీపీ నేతలు అంతర్గతంగా చర్చ జరుగుతుంది. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నేతను అరెస్టు చేయటం పార్టీకి నష్టమేనని వైసీపీలోని నాయకులు కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల పేరుతో అప్పులు చేసి ఇప్పడి ముప్పడిగా డబ్బులు పంచి పెడుతున్న ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయటంలో విఫలమైంది. దీనిపై ప్రజాగ్రహం పెరుగుతున్న దశలో ఈ అరెస్టు టిడిపికి ఒక బ్రహ్మాస్త్రం లాగా పనిచేస్తుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. చంద్రబాబు అరెస్టుపై వెల్లు వెత్తుతున్న నిరసనను అణచివేసేందుకు పోలీసులు చేపడుతున్న నిర్బంధాలు ప్రజాగ్రహానికి గురవుతున్నాయని టిడిపి శ్రేణులో చర్చ జరుగుతుంది. చంద్రబాబు నాయుడు అరెస్టు చేసినప్పటి నుంచి టిడిపి నాయకులు రోడ్డెక్కకముందే హౌస్ అరెస్టు లేకుంటే స్టేషన్లో కూర్చోబెడుతున్నారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు కూడా అడ్డుకుంటున్నారు. నోరు మెదిపితే పోలీస్ స్టేషన్కు లాకెళ్తున్నారు. చంద్రబాబు నాయుడు ను అదుపులో తీసుకున్న రోజు నుంచి 144 సెక్షన్ ఉందంటూ టిడిపి నేతలను డేగ కళ్ళతో వెంటాడుతున్నారు. చివరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేసుకున్న రిలే దీక్షలకు ఆటంకాలు తప్పడం లేదని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు తీసుకుని వచ్చారు. ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసింది. ఎంతోమందికి జీవనోపాధి కల్పించామని చెపుతున్న ప్రాజెక్టులో అవినీతికి పాల్పడ్డారు అంటే ఎవరికీ నమ్మకం కలగడం లేదు.

ఈ కేసుతో పాటు మరో మూడు కేసులను ప్రభుత్వం నమోదు చేసేందుకు చూస్తుండటంతో రాజకీయ కక్ష సాధింపుగా ఉందని ప్రజలు భావిస్తున్నారు. చంద్రబాబు అవినీతికి అతీతుడు కాదని నిరూపించేందుకు వైసిపి చేస్తున్న ప్రయత్నం వచ్చే ఎన్నికల్లో టిడిపికే లాభం చేకూరుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జిల్లాలో అన్ని నియోజకవర్గాల నుంచి చంద్రబాబుకు మద్దతు :

ఎన్నికలు సమీపమిస్తున్న తరుణంలో చంద్రబాబు అరెస్టు రిమాండ్ పరిణామాలు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. వివిధ పార్టీల అగ్ర నాయకుల సైతం స్పందిస్తున్నారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తో పాటు అనేకమంది రజనీకాంత్ , అఖిలేష్ యాదవ్ ప్రముఖులు చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకిస్తున్నారు. దేశంతో పాటు రాష్ట్రంలో జిల్లాల్లో కూడా ప్రజలు చంద్రబాబు అరెస్టుపై సునిశితంగా గమనిస్తున్నారు. కొన్నిచోట్ల టిడిపి చేపట్టి ఆందో ళనలో అభిమానులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైసీపీ ప్రభుత్వ వ్యతిరేకమని చెబుతున్నారు.

రెండవరోజు టీడీపీ దీక్షలు

విశాలాంధ్ర-మార్కాపురం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి రెండవరోజుకు చేరుకున్నాయి. కందుల మాట్లాడుతూ అన్యాయంగా కేసుల్లో ఇరికించిన చంద్రబాబును వదిలిపెట్టేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చంద్రబాబు అరెస్ట్‌ను రాష్ట్రంలోనే కాకుండా జాతీయంగా అనేక రాజకీయ పార్టీలు ఖండిస్తున్నాయని అన్నారు. చంద్రబాబు హయాంలో తీసుకొచ్చిన ఐటీ కంపెనీల వలన ఉద్యోగాలు పొందిన లక్షలాది మంది యువతీ యువకులు స్వచ్ఛందంగా అనేక రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో కూడా ఉద్యమాలు చేస్తున్నారని కందుల నారాయణరెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె మౌలాలి, సెక్రటరీ కొప్పులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీహార్ యువకుడి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-తాళ్లూరు : పొట్టకూటి కోసం బీహార్ నుండి రాష్ట్రాలు దాటుకుంటూ ఇక్కడకు వచ్చి బీహార్ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మండలంలోని తూర్పు గంగవరం రామభద్రపురం గ్రామాల మధ్య ఆవుల షెడ్డులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం బీహార్ రాష్ట్రము నుండి ఆవుల షెడ్డులో పని చేయడానికి రాజు (23) అనే బిహారీ యువకుడు తూర్పు గంగవరం రామభద్రపురం గ్రామాల మధ్య గల షెడ్డులో పనులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇనుప రాడ్డుతో తల భాగంపై కొట్టడంతో తీవ్ర గాయాలై మృతి చెంది ఉన్నాడు. ఉదయాన్నే ఆవుల షెడ్డు యజమాని షెడ్డు వద్దకు వెళ్లి చూడగా అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్న సంఘటన గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానిక ఎస్సై బి ప్రేమ కుమార్ హుటాహుటిన తన సిబ్బందితో ప్రాంతానికి చేరుకొనిపై అధికారులకు సమాచారం అందించారు. దర్శి సిఐ రామకోటయ్య సంఘటనా స్థలానికి చేరుకొని పూర్వాపరాలను పరిశీలించారు. బీహార్ యువకుడి అనుమానాస్పద మృతి పై కేసు నమోదు చేసి స్థానిక ఎస్సై బి ప్రేమ కుమార్ దర్యాప్తు ముమ్మరం చేశారు. ముండ్లమూరు ఎస్సై కృష్ణయ్య పూర్వాపరాలను దర్యాప్తు చేసేక్రమంలో ఉన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయికి వెళ్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు చెప్పారు. ఈ క్రమంలోనే మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన మార్కాపురం మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 154 అర్జీలు వచ్చినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ స్థాయిలో స్పందన కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. దీనిని మరింతగా క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేలా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలోనూ స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్జీలను సహేతుకంగా, సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు జాయింట్ కలెక్టర్ చెప్పారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగేలా పిటిషన్లను పరిష్కరించాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "జగనన్న సురక్ష" కార్యక్రమంలో ప్రజల వద్దకే వెళ్లి వారికి అవసరమైన సర్టిఫికెట్లను, సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని అందించి నట్లుగానే తాజాగా మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమా లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నారదముని పాల్గొన్నారు.

ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలనుసారం పెద్ద దోర్నాల మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ప్రత్యేక దువా ఏర్పాటు చేశారు. ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు షేక్ మహబూబ్ ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమద్ భాష, ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మౌలాలి, షేక్ బాషా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి షేక్ రఫీ, దోర్నాల పట్టణ ప్రధాన కార్యదర్శి హతాన్ ఖాన్, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఖాసిం భాష, దోర్నాల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జుబేర్, దోర్నాల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు టీడీపీ నాయకులు షేక్ ఖాదర్ బాషా,కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహాలు పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో నిర్మాణంలో ఉన్న జగనన్న గృహాలను త్వరగా పూర్తి చేసు కోవాలని హౌసింగ్ ఈఈ పి శ్రీనివాస ప్రసాద్ అన్నారు. మండలంలోని పోలవరం, తమ్మలూరు గ్రామాలలో నిర్మాణంలో ఉన్న గృహాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గృహాల లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించు కొనట్లయితే బిల్లులు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం గృహ లబ్ధిదారులకు ఇనుము సిమెంటు అందిస్తుందని తెలిపారు. గృహ నిర్మాణ స్థాయిని బట్టి బిల్లులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐసి హనుమంతరావు, హౌసింగ్ సిబ్బంది గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మైనార్టి హక్కుల పరిరక్షణ కమిటీని దోర్నాల మైనార్టీలు శుక్రవారం కమిటీని ఏకగ్రీవంగా నిర్మించుకున్నారు. కులాలకు, మతాలకు అతీతంగా సమాజ సేవ చేయుటకే ఈ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మహమ్మద్ ఫారుక్ తెలిపారు. సమాజంలో ఎవరికైనా బీదవారికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ వారు తెలిపారు. కమిటీలో ఎం బషీర్ ఖాన్, సయ్యద్ బాబు, ఎస్ అబ్దుల్ సమద్, ఖాసీం మహబూబ్ బాషా, వజిత్‌లును కమిటీలో ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలలను తహసీల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌ను ఆయన పరిశీలించారు. రేసలైజేషన్‌లో భాగంగా పోలింగ్ బూత్‌ను ఆయన పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ బూత్‌ను పబ్లిక్ చేయుటకు మార్పులు చేర్పులు లేకుండా కోడ్ ప్రకారం అక్కడ ఉండే విధంగా మార్గదర్శకాలు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ జి పుల్లారెడ్డి, పాఠశాల హెచ్‌ఎం ఎల్ మాధవిలత, ఉపాధ్యాయులు ఎస్ కే.హజరత్ అలీ, ఏడుకొండలు, ఆంజనేయులు, జి దేవకాంత్ పాల్గొన్నారు.

టీడీపీతో జనసేన పొత్తు ఊహించినదే

విశాలాంధ్ర-ముండ్లమూరు : టిడిపి జనసేన పార్టీల పొత్తు ఎప్పటి నుండే ఉన్నదని తిరిగి తిరిగి ఆ పొత్తుకు కొత్త కలరింగ్ ఇవ్వటం వంటి దే అని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి అన్నారు. అమరావతి నుండి వైయస్సార్ కడప వెళుతూ మార్గమధ్యంలో ముండ్ల మూరులో గల శ్రీ సాయి లక్ష్మీ అల్పాహార హొటల్ వద్ద విశ్రాంతి నిమిత్తం ఆగారు. సందర్భంగా ముండ్లమూరు విశాలాంధ్ర విలేఖరి ఎమ్మెల్సీని పలకరించగా ఆయన మాట్లాడుతూ బిజెపితో పొత్తులో ఉన్న పవన కళ్యాణ్ నేడు టిడిపితో కలిసి ఎన్నికలకు వెళ్లాలని ప్రకటించడం ఆయనకు బిజెపితో సరియైన ప్యాకేజీ రాక యూటర్న్ తీసుకొని పూర్తిస్థాయిలో ప్యాకేజీ కోసం ప్రయత్నించి నట్లు ప్రజలు చర్చించుకుంటున్నట్లు చెప్పారు. ఇన్నాళ్లు టిడిపి జనసేన పార్టీలు ప్రజలను మాయ చేస్తూ గత ఎన్నికలలో కూడా టిడిపి లబ్ధి కోసమే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చేందుకు మాత్రమే పవన్ ఒంటరిగా పోటీ చేసినట్లు ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. ఎన్ని జెండాలు, అజెండాలతో వచ్చినా వైయస్సార్‌సీపి ఒకే అజెండాతో ప్రజల ముందుకు వెళుతుందని అన్నారు. అంతిమ విజయం ప్రజల పక్షాన ఉన్న వైఎస్ఆర్సిపిదే విజయం అని అన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల రెన్యువల్ మూడు సంవత్సరాల నుండి 8 సంవత్సరాల వరకు పెంచుటకు ఎమ్మెల్సీలు అందరూ కలిసి కృషి చేసినట్లు చెప్పారు. పాఠశాల సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వ్య.కా.స నియోజకవర్గ కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా పోతల ప్రభాకర్, కార్యదర్శిగా జీపీ రామారావు

పోతల ప్రభాకర్ అధ్యక్షుడు

జీపీ రామారావు

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కనిగిరి నియోజక వర్గం అధ్యక్షుడిగా పొతల ప్రభాకర్, కార్యదర్శిగా జీపి రామారావు ఎన్నికైనారు. వీరితో పాటుగా కమిటీ గౌరవాధ్యక్షులుగా జీ.తిరుపాలు, గుండా బత్తిన రమణయ్య, కార్యదర్శిగా తిరుపాలు, ఏసు, కోశాధి కారిగా రాపూరి చెంచమ్మ కమిటీ సభ్యులుగా అమ్మగుత్తి శ్రీను, కంటుచెన్నమ్మ, ఇండ్లాచెన్నమ్మ, నాయబ్ రసూల్, సువర్తమ్మ, కోటేశ్వ రరావు, యేసు, రామయ్య, బాలకోటయ్యలను 21 మందితో నియోజకవర్గ నూతన సమితిగా ఎన్నుకోవడం జరిగినది. శుక్రవారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో విలేకరుల సమావేశంలో అధ్యక్ష కార్య దర్శులు పోతల ప్రభాకర్, జిపి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అసైన్మెంట్ చట్ట సవరణ బిల్లు వెంటనే ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కూలీలకు 210 దినాలు కల్పించి రోజువారి వేతనం రూ.500 ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

పండ్ల తోటల పెంపకానికి 54 ఎకరాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి 54 ఎకరాలు మంజూరు చేసినట్లు దర్శి క్లస్టర్ ఉపాధి ఏపీడి పద్మశ్రీ అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో శుక్రవారం ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహి ంచారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలోని సచివాలయం, రైతు భరోసా కేంద్రం, పాఠశాలలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ వద్ద 75 మొక్కలు నాటి పెంచాలన్నారు. గ్రామాలలో జగనన్న గృహాలు నిర్మించుకున్న వారికి ఉపాధి పథకం ద్వారా 90 రోజులు పని దినాలు కల్పిస్తామన్నారు గ్రామాలలో వివిధ రకాల పండ్ల మొక్కల పెంపకానికి రైతులను సంసిద్ధత చేయా లన్నారు. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో మొక్కలు నాటేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతరావు, ఇన్చార్జి ఎపిఓ మురళి, ఉపాధి ఈజీ ప్రసాదు, శైలేష్ ఆంద్రియ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్కూల్ గేమ్స్ విభాగంలో దర్శి నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత, ఫిజికల్ డైరెక్టర్ జి.భావన్నారాయణ శుక్రవారం అభినందించారు. గురువారం దర్శిలో జరిగిన ఆటల పోటీలలో అండర్ 14 వాలీబాల్ విభాగంలో డి.దినేష్, బి.మధు కిరణ్‌లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 వాలీబాల్ విభాగంలో బి.శివారెడ్డి ఎంపికయ్యారు. వీరందరూ ఈనెల 16వ తేదీ బూధవాడలో జరిగే జిల్లాస్థాయి ఆటల పోటీల్లో పాల్గొం టున్నట్లు పిడి తెలిపారు. అభినందించిన ఉపాధ్యా యులు నరసింహారావు, షేక్ హజరత్ అలీ, కేఎస్ఆర్ కోటేశ్వరరావు, ఆంజనేయులు, ప్రభాకర్, శివరామ కోటేశ్వరరావు, చక్రపాణి, ఏడుకొండలు, శ్రీనివా సరావు, సుభాషిని, భారతి, ప్రణతి, శ్రీదేవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అరివేముల హైస్కూల్‌లో మాక్ పార్లమెంట్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విద్యార్థినీ విద్యార్థులు అందరూ చట్టసభల పట్ల అవగాహన కలిగి ఉండాలని అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.పాపేసం పంతులు తెలియజేశారు. అరివేముల హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన మాక్ పార్లమెంటును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్ల మెంటులో ఉండే అనేక అనేక విధానాలు అవలంబిస్తూ అధి కారపక్షం, ప్రతిపక్షం బాధ్యతలు అర్థమయ్యే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాక్ పార్లమెంట్ ప్రక్రియను సోషల్ ఉపాధ్యాయులు ఇండ్ల ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సుప్రజ, భారతి, నారాయణ, శ్రీహరి పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 378/22 in OS No.485/22

బందారు వెంకయ్య - పిటిషనర్
వర్సెస్
శ్రీ రామ సుధారాణి - రెస్పాండెంట్

పై దావాలో పిటిషనర్‌పై నెంబర్‌న టెంపరరీ ఇంజక్షన్ పిటిషన్ దాఖలు చేయగా నీ నోటీసు నిమిత్తం తేదీ: 22.09.2023కి వాయిదా అయి ఉన్నది కావున నీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ఆ రోజు ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియజేసు కోనవలెను లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడును
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

జి.వి.సాగర్
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు. సెల్ : 7893155055
ఒంగోలు, తేది 09.09.2023

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS NO 485/22

బందారు వెంకయ్య - వాది
వర్సెస్
శ్రీ రామ సుధారాణి - ప్రతివాది

పై నెంబరున వాది నీపై దావా దాఖలు చేయగా నీ నోటిసు నిమిత్తం తేది: 22.09.2023కి వాయిదా అయిఉన్నది కావున నీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ఆ రోజు ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోనవలెను లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడును
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

జి.వి.సాగర్
వాది తరపు న్యాయవాది
ఒంగోలు. సెల్ : 7893155055
ఒంగోలు, తేది 09.09.2023

బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

రిలే నిరాహార దీక్షల్లో టీడీపీ నేతలు

గిద్దలూరులో..

ఒంగోలులో..

కనిగిరిలో..

సీఎస్‌పురంలో

సింగరాయకొండలో..

విశాలాంధ్ర -ఒంగోలు : మాజీ ముఖ్య మంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఒంగోలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు మరియు సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ విరమింప చేశారు. ఈ దీక్ష శిబిరాన్ని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ సందర్శించి దీక్ష కు మద్దత్తు తెలియజేసారు. ఈ దీక్షలో తెలుగు దేశం పార్టీ నాయుకులు పోలవరపు వెంకట్రామయ్య, నల్లమోతు గంగాధర్, యర్ర మనేని నరసింహ రావు, యర్రంనేని శేషయ్య, గద్దె కృష్ణ, కొలిమి చంద్రమౌళి, కొక్కిలగడ్డ ప్రభాకర్, పాలేటి ప్రభాకర్, గుండాపునేని శ్రీనివాస రావు,పాతూరి పూర్ల మరెళ్ల రామకృష్ణ, కారుమూడి గోపి, పిల్లుట్ల సుధాకర్, కామేపల్లి శ్రీనివాస్ రావు, కొఠారి నాగేశ్వరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మోపిన కేసులు, జైలు నుండి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ,ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం బాబు తోడుగా అనే నినాదంతో నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని క్లబ్ రోడ్డులో అర్ధవీడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు 3వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ రిలే నిరాహార దీక్షలలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొనతం రంగారెడ్డి,బండి నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు చేగిరెడ్డి చిన్న కాశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మండ్ల రంగయ్య, మాజీ సర్పంచ్ కోటపాటి వేంకటేశ్వర రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోయపాటి వెంకటేశ్వర్లు, రామ నారా యణ రెడ్డి, రామ సుబ్బయ్య, పిచ్చి రంగారెడ్డి, క్లస్టర్ ఇంఛార్జ్ మారెడ్డి రంగారెడ్డి, మారబత్తుని పూర్ణ చంద్రరావు, శ్రీనివాస రావు,బాల గుర్రప్పా, బాషా, యూనిట్ ఇంఛార్జ్‌లు ఆసుల శ్రీనివాసరెడ్డి, ఇప్పర్ల సత్యనారాయణ, బూత్ ఇంఛార్జ్‌లు శివ శంకర్, చెంచిరెడ్డి, రవి కుమార్, బాషా, రమణ, అంకయ్య, రాంబాబు పాల్గొన్నారు.

చంద్రబాబు బయటకు రాకుండా కుట్ర

- మాజీ ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బయటకు రాకుండా వైసిపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయిస్తున్నారు. శుక్రవారం కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో చంద్రబాబు అక్రమ అరెస్టు నిర్వహిస్తూ 3వ రోజు తెలుగు యువత ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష జరిగింది. తొలుత ఉగ్ర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తెలుగు యువత అధ్యక్షులతో పాటు షేక్ ఫిరోజ్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ అహ్మద్, తమ్మినేని సురేంద్రరెడ్డి, సామల కాశిరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్‌చేసి జైల్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ సీఎస్‌పురం మండల తెలుగుయువత నాయకులు రజ్జబ్‌బాషా ఆధ్వర్యంలో కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో శుక్రవారం కనిగిరి టీడీపి ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సారధ్యంలో ప్లేకార్డులు, నల్లకండువలు వేసుకొని రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. మేముసైతం బాబుతో ప్లేకార్డులు పట్టుకొని సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి రజ్జబ్‌బాషా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని అది చూసి ఓర్చుకోలేక సైకో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసి అక్రమంగా జైల్లో పెట్టారని అన్నారు. ఈ రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, పసుపులేటి గురుప్రసాద్, కె.వెంకట కొండయ్య, నన్నసాని, లక్ష్మయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ, శుక్రవారం సింగరాయకొండ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసానిబాలాజీ సింగబోయిన శ్రీనివాసులు నాయుడు సిపిఐ నాయకులు కే వీరారెడ్డి సిపిఎం నాయకులు సింగరాయకొండ మండల జనసేన పార్టీఅధ్యక్షులు అయినా బత్తిన రాజేస్ పాల్గొని సంఘీభావంతెలిపారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల సింగయ్య సిహెచ్ కృష్ణారెడ్డి సుబ్బారావు రామారావు చంటి సందాని భాష గాలి హరిబాబు మించల బ్రహ్మయ్య నక్క బ్రహ్మేశ్వర రావు సనావుల్లా తన్నీరు ఏడుకొండలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని యర్రగొండపాలెం ఎస్సై జి.కోటయ్య అన్నారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసిన మండపాలు, ప్రదేశాలలో భద్రతాపరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. గణేష్ ప్రతిమల భద్రతలో భాగంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా నిత్యం అప్రమత్తంగా ఉండే విధంగా కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఆ ప్రదేశాలలో నిద్రించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండే స్వభావం ఉన్న వస్తువులు ప్రతిమల ప్రాంతంలో ఉంచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజె సౌండ్ సిస్టం లేదా రికార్డింగ్ డాన్సులు లేకుండా ఉండాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలు, ఆయా ప్రాంతాలలో కరెంటు సౌకర్యం, గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది, మంటలను ఆర్పే వస్తువులు తదితరాలను సిద్ధం చేసుకునేందుకు రెవెన్యూ, పంచాయతీ, మున్సిపాలిటీ విభాగాలతో సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వేడుకలు జరుపుకోవాలన్నారు.

బోధనపాడులో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని బోధనంపాడు గ్రామంలో రియల్ ఫౌండేషన్, ఎఫర్ట్స్ సంస్థ కురిసేడు మండల రిలయన్స్ ఫౌండేషన్ సమన్వయకర్త శ్రీమతి జెస్సి గ్లోరీ అధ్యక్షతన శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరములో కురిచేడు పశు వైద్య అధికారి డాక్టర్ చేకూరి రమేష్ బాబు గర్భకోశ వ్యాధులను పొదుగు వాపు వ్యాధులను అనారోగ్య పశువులను పశువుల బాహ్య మరియు అంతర పరాన్న జీవుల వంటి వ్యాధుల బారిన పడిన 38 పశువులకు ఉచితముగా వైద్యం చేయడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులను, గేదెలలో ఆవులలో చూడు పరీక్షలు నిర్వహించారు. అంతే కాకుండా పశు వైద్యాధికారి పశువులు, జీవల పోషణలో మెలకువలు ను పశుగ్రాసాల ఆవశ్యకతను గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోజనం పాడు రైతు భరోసా కేంద్రం పశుసంవర్ధక సహాయకులు అద్దంకి సైదా వలి కురిసేడు మండల పశు వర్ధక సహాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి అనూష ఎల్లమ్మ ఈశ్వర్ కురిసేడు మండల గోపాల మిత్రులు ఈసి రెడ్డి వెంకట్ రెడ్డి యాసిన్ ప్రసాదులు పాల్గొన్నారు.

నూతన పించన్లు పంపిణీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయితీలోని సర్పంచి ఖాదర్‌బి బుజ్జి చేతుల మీదుగా నూతనంగా మంజూరైన పింఛన్‌ను గురువారం పంపిణీ చేశారు. కోవిలంపాడు సర్పంచి ఖాదర్‌బి బుజ్జి మాట్లాడుతూ మండల ఎంపీపీ మూడ మంచు వెంకటేశ్వర్లు సహకారంతో కోవిలంపాడు గ్రామ పంచాయితీలో నూత నంగా మంజూరైన 19 పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోవిలంపాడు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ టీడీపీ పూజలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం బేస్తవారిపేట బీసీ కాలనీలోని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహ, టౌన్ అధ్యక్షుడు సైదులు, క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రాము, యూనిట్ ఇన్చార్జ్ బోయిళ్ల రోషన్ బాబు, పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, బీసు అరుణ్, బూత్ కన్వీనర్ సందు రమేష్, చింతల బోయిన సుబ్రహ్మణ్యం, వల్లెపు మహేంద్ర, అనిత, నాగూర్, భాస్కర్ రెడ్డి, కోరముట్ల శ్రీను, మండ్ల అల్లూరయ్య, పెద్ద పాండు పాల్గొన్నారు.

నేడు ఆంజనేయస్వామి ఆలయంలో టీడీపీ నేతల పూజలు

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబు బాబు త్వరగా బయటకు రావాలని, తెదేపా, జనసేన పార్టీల పొత్తుకు మద్దతుగా శనివారం ఉదయం 9.00 గంటలకు దర్శిలోని మెయిన్ బజార్‌లో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ 19 వ వార్డు కౌన్సిలర్ దారం నాగవేణి సుబ్బారావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం జరుగుతుంది అని టిడిపి నాయకులు తెలిపారు. 1010 కొబ్బరికాయలు కొట్టి సంఘీభావ కార్యక్రమం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొంటారు. మండల పార్టీ అధ్యక్షులు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, బూతు కన్వీనర్లు, తెలుగు మహిళలు, తెలుగు యువత నాయకులు, ఐటీడీపీ ఛాంపియన్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని మాజీ పట్టణ టీడీపీ అధ్యక్షులు దారం సుబ్బారావు కోరారు.

జగన్ వెన్నులో వణుకు పుడుతుంది

మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు

విశాలాంధ్ర-దర్శి : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, అతని బ్యాచ్‌లో వణుకు పుడుతుందని, వచ్చే ఎన్నికలలో వైకాపా రాష్ట్రంలో గల్లంతు అవుతుందని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్, పార్టీ శ్రేణులపై జరిగిన దమన కాండ, జగన్ కక్ష పూరిత రాజకీయ లకు నిరసన గా మూడో రోజు రిలే నిరాహార దీక్షలను మాజీ ఎమెల్యే ప్రారంభించారు. ఈ దీక్షలకు దర్శి జనసేన నాయకులు వరి కూటి నాగ రాజు, కార్యకర్తలు సంఘీ భావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. కురిచేడు, దొనకొండ మండలంకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ దీక్షలలో మున్సి పల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,దర్శి, కురిచేడు, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పిడతల నెమలయ్య, నాగుల పాటి శివ కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, సంగా తిరుపతి రావు, శోభ రాణి, కాట్రాజు నాగరాజు, కిలారి కొండయ్య, వల్లపునేని వెంకట స్వామి, సోమేపల్లి శ్రీను, రమణ యాదవ్, పారా గాలెయ్య, క్లస్టర్ ఇంచార్జ్ నారపు శెట్టి మధు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

- ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీ నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి విద్యార్థులు చూపాలన్నారు. క్రీడలలో ప్రావీణ్యం సంపాదించిన వారికి ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఉన్నత విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పిస్తున్నదన్నారు. కార్య క్రమంలో మండల విద్యాధికారి జి.కరుణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు షేక్ ఇషాక్ పాల్గొన్నారు.

సాగులో మేలైన పద్ధతులతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-తాళ్లూరు : సాగులో మేలైన పద్ధతులు పాటించినట్లయితే రైతులు అధిక దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని శివరామపురం గ్రామంలో క్షేత్ర పర్యటన పొలం బడి కార్యక్రమం సందర్భంగా సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులనుదేశించి మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు వైపు ఎక్కువగా రైతులు దృష్టి సారించాలని తెలిపారు. దీనివల్ల నిర్వహణ ఖర్చులు తగ్గడమే కాక అధిక ఆహార ఉత్పత్తికి దోహదం చేయవచ్చని ఆయన తెలిపారు. చిరుధాన్యాల్లో ముఖ్యంగా సజ్జ పంట సాగు వైపు నేడు రైతులు ఎక్కువగా దృష్టి పెడుతున్నారని ఆయన తెలిపారు. నాణ్యమైన సజ్జ పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆయన సూచించారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు అవగాహన కలిగి ఉండి వ్యవసాయదారుల సలహాలు, సూచనలు పాటిస్తూ మంచి ఆహార ఉత్పత్తి వైపు దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గంగవరంలో డిప్యూటీ డీఈఓ పర్యటన

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా డిప్యూటీ డిఇఓ జే అనిత రోజ్ రాణి శుక్రవారం మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తూర్పు గంగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్న తీరును పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూచి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎండిఎం బిల్లులను, ఇతర రికార్డులను పరిశీలించి పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు నాగిరెడ్డికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 ఎల్ సుధాకర్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన

విశాలాంధ్ర-కురిచేడు : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ వెంటనే బెయిల్ మంజూరు చేయాలంటూ టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం నుండి రిలే నిరాహార దీక్షలు వినుకొండ రోడ్డులోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో చేపట్టారు. తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును సైకో ప్రభుత్వము ఉద్దేశపూర్వకంగా అక్రమ అరెస్టును చేసి జైల్లో ఉంచాలనే దురుద్దేశంతో 14 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించిన మచ్చలేని ముఖ్యమంత్రిగా అందరి మన్ననలు పొందారని అలాంటి మంచి వ్యక్తిని అక్రమ అరెస్టుకు నిరసనగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అలాగే వెంటనే బెయిల్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి శేషయ్య మొగల్ మస్తాన్వలి గ్రంథం గురునాథం షేక్ దాదాసాహెబ్ దాసరి ఏడుకొండలు గడ్డం బాలయ్య మేరువ పెద్దిరెడ్డి డాక్టర్ సునీల్ బొనిగల గల అంకయ్య దోరేపల్లి రాముడు షేక్ మస్తాన్ పూల శ్రీను కంభంపాటి సామెల్ చెన్నయ్య మోషే ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతిని గుర్తించడం హర్షణీయం

విశాలాంధ్ర-మర్రిపూడి : ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల అభినందనీయమని, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షులు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఈదిమూడి రవి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నాళ్ళ నుండో ఎదురుచూస్తున్న విశ్వ బ్రాహ్మణ ఆకాంక్షను నెరవేర్చిన ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ట్రాక్టర్ ఢీకొనడంతో యువకుడి మృతి

యువతికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి గార్లపేట రోడ్డులోని వృద్దుల ఆశ్రమం వద్ద ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ డీ కొన టంతో యువకుడు మృతి, యువతికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాల్లోకెళ్తే స్థానికులు చెప్పిన సమాచారం మేరకు ద్విచక్ర వాహనంపై కనిగిరి శివనగర్ కాలనీకి చెందిన ముష్కర్, లావణ్య వృద్దుల ఆశ్రమం వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చే ట్రాక్టర్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న యువతి యువకుడికి తీవ్రగాయాలైనాయి. హుటా కొట్టిన స్థానికులు యువకుడు ముష్కర్‌ను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందాడు. యువతి లావణ్య కనిగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొంది మెరుగైన చికిత్స కోసం ఒంగోలు తరలించినట్లు తెలిసిన సమాచారం. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

విశాలాంధ్ర-గిద్దలూరు : శుక్రవారం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకు వార్డ్ వాలంటీర్లకు జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్డి రామకృష్ణ విచ్చేసి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన జగనన్న సురక్ష అనే కార్యక్రమం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేసి విజయవంతంచేయాలని కోరారు. ప్రతి వ్యక్తి దగ్గరికి చిరునవ్వుతో వెళ్లి వారికి ఉన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మధుమేహం గర్భిణీలతో ఉన్న బాలింతల సమస్యలతో పాటు రక్తహీనత సమస్య ఉన్న వారిని గుర్తించాలి మలేరియా డెంగి పరీక్షలను నిర్వహించాలి వీటి ఫలితాలను మొబైల్ ఫోన్లో నిక్షిప్తం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య, వార్డు కౌన్సిలర్స్ జేఏసీ కన్వీనర్ వైద్యులు మహబూబ్ షరీఫ్గారు భార్గవ్ రెడ్డి, శ్రీవాణి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా మోక్షగుండం జయంతి

విశాలాంధ్ర-మార్కాపురం : అంతర్జాతీయంగా ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక ఏవన్‌గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్‌ఆలీబేగ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్, జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సీహెచ్ రాజబాబు, డీన్ మస్తానయ్య, ఈశ్వరయ్య, కిట్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అన్నా రంగనాయకులు, వీహెచ్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉష ఈశ్వరన్‌లు వారివారి కళాశాలల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

సుజన్ మాదిగను విమర్శించే అర్హత మీకు లేదు

- అగ్రకులాలకు ఊడిగం చేసే దళిత ద్రోహులు
- లిడ్ క్యాప్ డైరెక్టర్ కంచర్ల, అనురాధయ్య, సల్మా వ్యాఖ్యలపై మండిపడ్డ దళిత సంఘాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : దళితుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ చైర్మన్ చప్పిడి వెంగళరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జంద్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ సంయుక్తంగా విమర్శించారు. శుక్రవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఒంగోలులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమావేశాలలో దళితుడైన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కొలకలూరి విజయ్ కుమార్ చెంప పై కొట్టి చెల్లు మనిపించి దాడి చేసి గాయపరిచిన నాగులుప్పలపాడు ఎంపీపీ నల్లమలపు అంజమ్మ ఆమె భర్త నల్లమలపు కృష్ణారెడ్డిలతోపాటుగా దాడికి పాల్పడిన వారిని ఎస్సి,ఎస్,టి అట్రాసిటీ కేసు కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన కొమ్ము సుజన్ మాదిగపై .... అగ్రకులాలకు ఊడిగం చేసే దళిత ద్రోహులైన లిడ్ క్యాప్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, సంధిపోగు అనురాధయ్య, మహిళా నాయకురాలు సల్మాలు... కొమ్ము సుజన్ మాదిగపై అసత్య ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని వారు హెచ్చరించారు. ఎవరు ప్యాకేజీ స్టార్స్, ఎవరు అగ్రకులాల వారి దగ్గర ముడుపులు తీసుకొని దళితుల పై నిందలు వేస్తున్నారో ఏ విచారణకైనా... బహిరంగ చర్చకైన సిద్ధమేనా అని సవాలు విసిరారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ సన్మానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయునికి ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలియ చేశారు. సియస్ పురం మండలం నుండి ప్రకాశం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన పి నాగభూషణాచారి, డి.పున్నమ్మ, షేక్ చాంద్ భాషాలకు ఏపీటీఎఫ్ సియస్ పురం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్య క్రమం సియస్ పురం మెయిన్ స్కూల్‌లో జరిగినది. శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జెఎస్ ఆనంద్ వారి సేవలను కొనియాడారు. నాగభూషణాచారి 40 సంవత్సరాలుగా విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లారని వారు తెలిపారు. పున్నమ్మ మేడం అరివేముల సిఎస్పురం, ఉప్పలపాడు పాఠశాలల్లో అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల, తల్లిదండ్రుల గ్రామస్తుల మన్ననలు పొందారని వారు తెలియజేశారు. చాంద్ భాషా అనతి కాలంలోనే చెన్నపనాయినిపల్లి పాఠశాలను అగ్రస్థానంలో నిలబెట్టడంలో విశేష కృషి చేశారని వారు తెలియజేశారు. రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ మాట్లాడుతూ వీరందరూ విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేశారని తదనుగుణంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా సంతోషమని వారు తెలియ జేస్తూ వారిని ఘనంగా సన్మానించారు.